నృత్యాలు చేస్తున్న విద్యార్థులు

కష్టపడితేనే ఉజ్వల భవిష్యత్తు

- అల్ఫోర్స్ విద్యాసంస్థల అభినేత నరేందర్‌రెడ్డి
- ఉత్సాహంగా ఫేర్‌వెల్ వేడుక

మాట్లాడుతున్న నరేందర్‌రెడ్డి

సుల్తానాబాద్, మార్చి 1 : కష్టపడితేనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత వీ నరేందర్ రెడ్డి అన్నారు. సుల్తానాబాద్‌లోని అల్ఫోర్స్ పాఠశాలలో శుక్రవారం కార్డియల్ పేరిట పదో తరగతి విద్యార్థులకు ఫేర్‌వెల్ పార్టీ నిర్వహించారు. ఈ సందర్భంగా నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ, పదో తరగతి విద్యార్థులకు ఈనెల రోజులు కీలకమని, ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఇక్కడ ప్రిన్సిపాల్‌తోపాటు అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి నిరుపేదలకు వరం

లబ్ధిదారురాలికి చెక్ అందిస్తున్న విప్ లక్ష్మణ్ కుమార్

ధర్మారం,మార్చి1: కల్యాణ లక్ష్మి ఆడబిడ్డలు కలిగిన నిరుపేదలకు వరమని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం ధర్మారం మండల పరిషత్ ఆఫీసులో 78 మంది లబ్ధిదారులకు రూ.79,09,048 విలువైన కల్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ అంబటి రజిత, ఆర్ఐ అంజయ్య, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT JUDGE MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT: KUSHAIGUDA, MALKAJGIRI

I.A. No. 993 OF 2023 IN O.S. No.107 OF 2019

Between:
Microsoft Corporation
Rep by its Authorized Signatory
Vishal Ahuja ...Petitioner/Plaintiff

AND

SL A to Z Solutions
Rep by its Proprietor S.Reddy & Another ...Respondents/Defendants

To
1. SL A to Z Solutions
Rep by its Proprietor S. Reddy
Flat No.101, Sai Saran Apartment, Bhasker Rao Colony, Sainikpuri, Hyderabad, Telangana

2.S.Reddy Proprietor SL A to Z solutions,
Flat No.101,,Sai Saran Apartment, Bhasker Rao Colony, Sainikpuri, Hyderabad, Telangana.

Also at H.No.2-91/1, Pegadapally Village, Srirampur Mandal, Karimnagar District, Telangana.

NOTICE

Take notice that the above petition has been filed under Order 9, Rule 9 and r/w section 151 of CPC against the respondents in the above said case. The case is posted on 20.03.2024 at 10.30 AM for your appearance before the said court, failing the matter will be decided in your absence.

// BY ORDER OF THE COURT //

M/s. Thoom Srinivas
J. Venkatesh - Advocates
Dated : 21-02-2024. Hyderabad

విశ్వభారతిలో గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్ల ప్రదానం

జ్యోతినగర్, మార్చి 1: ఎన్టీపీసీలోని విశ్వభారతి విద్యాసంస్థలకు చెంది న విశ్వభారతి, నవోదయ, సెయింట్ జోసెఫ్ స్కూల్స్ యూకేజీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్ల ప్రదానం జరిగింది. ఈమేరకు పాఠశా లలో శుక్రవారం ఏర్పాటు చేసిన కాన్వకేషన్ ప్రోగ్రాంకు రామగుండం మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ భీమ్‌సింగ్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి పిల్లలకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లను అందజేశారు. చిన్నారులు వేదికపై సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి చేశారు. ఇక్కడ విశ్వభారతి విద్యాసంస్థల చైర్మన్ బందారపు యాదగిరిగౌడ్, హెచ్ఎం తిరుపతిగౌడ్, ప్రిన్సిపాల్ ప్రవీణ్‌కుమార్, కరాటే గ్రాండ్ మాస్టర్ మొండయ్య, ప్లేస్కూల్ ఇన్‌చార్జి విజయ, తదితరులు ఉన్నారు.

ప్రజాపాలనలో శిలాఫలకాలు మాయం

- కేసీఆర్ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధిని చెరిపివేసే కుట్రలు
- మంథనిలో పాఠశాల భవన భూమి పూజ, ప్రారంభోత్సవ శిలాఫలకాలను ఎత్తుకెళ్లిన దుండగులు
- పోలీస్‌స్టేషన్‌లో హెచ్ఎం ఫిర్యాదు
- కాంగ్రెస్ శ్రేణుల పనేననే ఆరోపణలు

భవన ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి కొప్పుల ఈశ్వర్ (ఫైల్)

మాయమైన భవన ప్రారంభోత్సవ శిలాఫలకం

మంథని, మార్చి 1 : ప్రజాపాలన అంటూ కాంగ్రెస్ ప్రభుత్వం ఊదరకొడుతున్నా.. క్షేత్రస్థాయిలో అందుకు విరుద్ధమైన పరిస్థితులు కనిపిస్తున్నాయి. గత పాలకులు చేసిన అభివృద్ధికి సంబంధించిన ఆనవాళ్లను చెరిపేసే కుట్రలు జరుగుతున్నాయి. తాజాగా మంథనిలో శిలాఫలకాలు ధ్వంసం చేసి ఎత్తుకెళ్లడంపై విమర్శలు వస్తున్నాయి. ఇది కాంగ్రెస్ శ్రేణుల పనేనన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గత కేసీఆర్ ప్రభుత్వంలో విద్యారంగాన్ని బలోపేతం చేయడంలో భాగంగా సర్కారు పాఠశాలలను ఆధునీకరించారు. పెద్ద ఎత్తున కొత్త భవనాల నిర్మాణాలు చేశారు. ఈ క్రమంలో పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ ప్రత్యేక చొరవ చూపి మంథని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు పక్కా భవనం నిర్మించేందుకు ₹184లక్షలు మంజూరు చేయించారు. 2019 డిసెంబర్ 12న ప్రారంభించి, పోయినేడాదిలో పూర్తి చేశారు. సెప్టెంబర్ 21న అప్పటి మంత్రి కొప్పుల ఈశ్వర్, ప్రస్తుత జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్‌తో కలిసి ఆ భవనాన్ని ప్రారంభించారు. అయితే భూమిపూజ, భవన ప్రారంభోత్సవ శిలాఫలకాలను గురువారం రాత్రి గుర్తు తెలియని దుండగులు ఎత్తుకెళ్లారు. కాగా, శుక్రవారం ఉదయం పాఠశాలకు వచ్చిన ఉపాధ్యాయులు ఆ శిలఫలకాలను ఎత్తుకెళ్లినట్లు గుర్తించారు. వెంటనే మంథని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు హెచ్ఎం శ్రీనివాస్ తెలిపారు. కాగా, పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే ప్రభుత్వ పాఠశాలలను ఇలా ధ్వంసం చేయడం పై పలువులు విమర్శిస్తున్నారు.

భయపడితే పాలన ఏం చేస్తరు?

అభివృద్ధి శిలాఫలకాల మీద పేర్లను చూసే భయపడితే కాంగ్రెస్ నాయకులు పాలన ఏం చేస్తరు? కేసీఆర్ ప్రభుత్వ హయాంలో మంథని ప్రభుత్వ ఉన్నత పాఠశాల భూమి పూజ, ప్రారంభోత్సవాలు చేసిన్రు. ఆ శిలాఫలకాలపై ఉన్న పేర్లను కాంగ్రెస్ నాయకులు జీర్ణించుకోలేకపోయిన్రు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఎక్కడ కూడా శిలాఫకాలను ధ్వంసం చేయలేదు. దళిత మంత్రి, బహుజన నేత, స్థానిక ప్రజాప్రతినిధుల పేర్లతో ఉన్న శిలాఫలకాలను ఎత్తుకెళ్లడం ఎంత వరకు కరెక్ట్? ఇదేనా కాంగ్రెస్ ప్రజాపాలన. ఆ పార్టీది ప్రజాపాలన కాదు, అప్రజాస్వామిక పాలన. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నం.

- తగరం శంకర్ లాల్, బహుజన సేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు

ఐజీగా బాధ్యతలు స్వీకరించిన సీపీ

ఫర్టిలైజర్‌సిటీ, మార్చి 1: రామగుండం పోలీసు కమిషనర్ ఎం శ్రీనివాసులు శుక్రవారం కమిషనరేట్‌లోని తన కార్యాలయంలో ఐజీగా బాధ్యతలు స్వీకరించారు. పదిహేను రోజుల క్రితం డీఐజీగా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల జారీతో పదోన్నతి పొందిన సీపీ శ్రీనివాసులు ఐజీ హోదాలో కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టారు. ముందుగా సీపీ సాయుధ పోలీసుల నుంచి గౌరవాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఐజీకి పెద్దపల్లి డీసీపీ చేతన, గోదావరిఖని ఏసీపీ ఎం రమేశ్, పెద్దపల్లి ఏసీపీ జీ కృష్ణ, మంచిర్యాల ఏసీపీ ఆర్ ప్రకాశ్, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్, స్పెషల్ బ్రాంచి ఏసీపీ రాఘవేంద్రరావు, టాస్క్‌ఫోర్స్ మల్లారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

మేడిగడ్డకు గులాబీ శ్రేణులు

మేడిగడ్డకు తరలివెతున్న బీఆర్ఎస్ శ్రేణుల వాహనాలు

మంథని, మార్చి 1: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నేతృత్వంలో పార్టీ నాయకులు మేడిగడ్డను సందర్శించిన నేపథ్యంలో శుక్రవారం జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ నేతృత్వంలో మంథని, ముత్తారం, రామగిరి, కమాన్‌పూర్ మండలాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో వాహనాల్లో అక్కడకు వెళ్లారు. మేడిగడ్డ పిల్లర్ల కుంగుబాటును బూచిగా సాగు నీరు ఇవ్వకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

రోజూ 2.35 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయాలి

- ఈ నెలాఖారుకు లక్ష్యాన్ని అధిగమించాలి
- సింగరేణి సీఎండీ ఎన్ బలరాం

సమావేశంలో మాట్లాడుతున్న సీఎండీ

గోదావరిఖని, మార్చి 1: ఈ ఆర్థిక సంవత్సరం చివరి నెల మార్చిలో రోజుకు 2.35 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, అదే పరిమాణంలో రవాణా చేసి నెలాఖారుకు 700 లక్షల టన్నుల వార్షిక లక్ష్యాన్ని అధిగమించాలని సింగరేణి సీఎండీ బలరాం కోరారు. శుక్రవారం హైదరాబాద్ సింగరేణి భవన్‌లో ఆయన డైరెక్టర్లు, జీఎంలతో బొగ్గు ఉత్పత్తి, రవాణాపై సమీక్షించారు. కరోనా తర్వాత తొలిసారి ప్రత్యక్ష సమావేశం నిర్వహించి ప్రతి ఏరియా జీఎంతో సమగ్రంగా చర్చించారు. లక్ష్య సాధనకు ఎదురయ్యే ఇబ్బందులపై చర్చించి పరిష్కారం సూచించారు. లక్ష్య సాధనకు అధికారులు, కార్మికులు సమన్వయంతో మందుకెళ్లాలన్నారు. గతేడాది ఈ సమయానికి 601 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయగా ఈ ఏడాది 4.3 శాతం వృద్ధితో 627 లక్షల టన్నులు చేశామని, గతేడాది 600లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయగా ప్రస్తుతం 5 శాతం వృద్ధితో 631 లక్షల టన్నులు రవాణా చేశామన్నారు. గత ఫిబ్రవరి చివరకు 2.7వృద్ధితో 381 మిలియన్ క్యూబిక్ మీటర్ల ఓబీ తొలగించామన్నారు. ఇక్కడ సంస్థ డైరెక్టర్లు సత్యనారాయణ, ఎన్‌వీకే శ్రీనివాస్, వెంకటేశ్వరరెడ్డి, ఈడీ అల్విన్, జీఎం కోఆర్డినేషన్ సురేశ్, ఎన్విరాన్‌మెంట్ జీఎం జేవియర్ గణపతి, మార్కెటింగ్ జీఎం దేవేందర్ ఉన్నారు.

అధికారిక కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు

- ప్రొటోకాల్‌ను ఉల్లంఘించిన కేవీకే అధికారులు
- కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్న బీఆర్ఎస్ నేతలు

అధికారిక కార్యక్రమ వేదికపై ప్రైవేటు వ్యక్తులు

రామగిరి, మార్చి 1: అధికారిక కార్యక్రమంలో ప్రొటోకాల్‌కు విరుద్ధంగా కాంగ్రెస్ నాయకులను వేదికపై కూర్చొబెట్టిన ఘటన శుక్రవారం రామగిరి మండలం రత్నాపూర్‌లో చర్చనీయాంశమైంది. సింగరేణి సీఎస్సార్ నిధులతో కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంను రత్నాపూర్ రైతు వేదికలో ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథులుగా ప్రజాప్రతినిధులను, సింగరేణి అధికారులను పిలవాల్సిన కేవీకే అధికారులు, ప్రొటోకాల్ కు విరుద్ధంగా కాంగ్రెస్ నాయకులు తొట్ల తిరుపతియాదవ్, రొడ్డ బాపన్నను వేదికపైకి పిలిచారు. దీనిపై బీఆర్ఎస్ నాయకులు అభ్యంతరం వ్యక్తం చేశారు. కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు.

నిధుల మంజూరుపై హర్షం

కోల్‌సిటీ, మార్చి 1 : రామగుండం నగర పాలక సంస్థకు వివిధ అభివృద్ధి పనుల నిమిత్తం రూ.150 కోట్లు మంజూరు చేయడంపై నగర పాలక మేయర్ అనిల్‌కుమార్, కార్పొరేటర్లు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు నగరపాలక సంస్థ కార్యాలయంలో శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మేయర్ మాట్లాడుతూ, నియోజకవర్గానికి సుమారు రూ. 150 కోట్లు నిధులు మంజూరు కావడంపై మంత్రి శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యే మక్కాన్ సింగ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు మహంకాళి స్వామి, జనగామ కవిత, బాలరాజ్ కుమార్,నాయకులు పాల్గొన్నారు.

నిధులు మంజూరు చేయాలి

మంథని రూరల్, మార్చి 1: మండలంలోని చిన్న ఓదాల గ్రామాభివృద్ధికి నిధులను మంజూరు చేయాలని మంత్రి శ్రీధర్‌బాబుకు గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు. హైదరాబాద్‌లోని సచివాలయంలో గ్రామస్తులు సుంకరి మల్లికార్జున్, మెతుకు రాజబాపు, సంతోష్, లింగాల ఆశాలు, బూర్గుల రాకేశ్ మంత్రి శ్రీధర్‌బాబును కలిశారు. ఈ సందర్భంగా రోడ్లులేక గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన మంత్రి గ్రామాభివృద్ధికి నిధులను మంజూరు చేస్తామని హామీ ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు.

గని ప్రమాదంలో కార్మికుడికి గాయాలు

యైటింక్లయిన్ కాలనీ మార్చి 1 : సింగరేణి సంస్థ ఆర్జీ-2 ఏరియాలోని వకీలుపల్లి గనిలో శుక్రవారం జరిగిన ప్రమాదంలో వినయ్ రెడ్డి అనే కార్మికుడికి గాయాలయ్యాయి. వెంటనే సెక్టార్-3 డిస్పెన్సరీకి తరలించి ప్రథమ చికిత్స చేయించి మెరుగైన వైద్యం కోసం ప్రైవేటు దవాఖానకు తరలించారు. గనిలో విధులు నిర్వర్తిస్తుండగా సైడ్‌వాల్ కూలడంతో వినయ్‌రెడ్డి నడుంపై గాయాలయ్యాయి. అతడిని మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ తరలించినట్లు తెలిపారు.

టీబీ రహిత దేశంగా తీర్చిదిద్దాలి

పెద్దపల్లి రూరల్, మార్చి 1 : పెద్దపల్లి మండలంలోని పెద్దబొంకూర్‌లో గల మదర్ థెరిస్సా ఇంజినీరింగ్ కళాశాలలో రెడ్‌క్రాస్ సొసైటీ, జిల్లా టీబీ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ సంయుక్తంగా శుక్రవారం విద్యార్థులకు టీబీపై అవగాహన కల్పించారు. ఇక్కడ జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్‌కుమార్, రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ కావేటి రాజ్‌గోపాల్, సభ్యులు శ్రీనివాస్, రమేశ్, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, విద్యార్థులు ఉన్నారు.

కార్మికులకు రెగ్యులర్ పనిఆర్డర్

పాలకుర్తి, మార్చి1: పాలకుర్తి మండలం బసంత్‌నగర్ కేశోరాం సిమెంటు కర్మాగారంలో సుదీర్ఘకాలంగా పనిచేస్తున్న జిప్సమ్, ఎర్రమట్టి అన్‌లోడ్ కార్మికులకు రెగ్యూలర్ పనివేతనాల ఆర్డర్ ఇప్పించినట్లు కాంట్రాక్టు కార్మిక సంఘం అధ్యక్షుడు సూరసమ్మయ్య పేర్కొన్నారు. దశాబ్ద కాలంగా పనిచేస్తున్న జిప్సమ్, ఎర్రమట్టి అన్‌లోడింగ్ కార్మికులు అవుట్ సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్నారని, యూనియన్ తరపున యాజమాన్యంతో పోరాడి, జిప్సమ్ ఎర్రమట్టి అన్‌లోడింగ్ చెందిన 10 మంది కార్మికులకు మెరుగైన వేతనాలు అందజేస్తున్నట్లు తెలిపారు. ఇక్కడ హెచ్ఆర్ అండ్ ఐఆర్ మేనేజర్ గోవిందరావు, గుర్తింపు సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి సూరసమ్మయ్య, అంజయ్య కాంట్రాక్టు కార్మికులు ఉన్నారు.

మైనర్లకు వాహనాలిస్తే చర్యలు

ముత్తారం, మార్చి 1: మైనర్లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు తప్పవని ముత్తారం ఎస్ఐ మధుసూదన్ రావు హెచ్చరించారు. ఇంటర్మీడియట్ పరీక్షల నేపథ్యంలో పరీక్ష కేంద్రాలకు చాలా మంది మైనర్ విద్యార్థులు ద్విచక్ర వాహనాలపై రావడం తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. ఏదైనా ప్రమాదం జరిగితే వాహనం నడిపిన వారికే కాకుండా ఎదుటి వారికి కూడా నష్టం జరిగే అవకాశం ఉంటుందని తెలిపారు. తల్లిదండ్రులే పరీక్ష కేంద్రాల వద్దకు పిల్లల్ని చేర్చాలని సూచించారు.

బొడ్రాయి ప్రతిష్ఠ పూజలు

జ్యోతినగర్, మార్చి 1: ఎన్టీపీసీ మేడిపల్లిలో శుక్రవారం గ్రామ భూలక్ష్మి, మహాలక్ష్మి బొడ్రాయి విగ్రహాల ప్రతిష్ఠపానకు మూడో డివిజన్ కార్పొరేటర్ కుమ్మరి శ్రీనివాస్ శారద పూజలు చేపట్టారు. బొడ్రాయి నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేశారు. ఇక్కడ అర్చకులు కందుకూరి సతీశ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

పీడీఎస్ బియ్యం పటివేత

సుల్తానాబాద్‌రూరల్, మార్చి 1: మండలంలోని దేవునిపల్లిలో రెండు ట్రాలీ వాహనాల్లో రవాణాకు సిద్ధంగా ఉంచిన సుమారు 70 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని శుక్రవారం టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. బియ్యం వాహనాలను విచారణకు సుల్తానాబాద్ పోలీసు స్టేషన్‌కు అప్పగించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

PLOT FOR SALE

★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, బాటసింగారం, శ్రీమిత్ర, జనచైతన్య, మౌంట్ ఒపేర, గ్రీన్ సిటీ, సుచిరిండియాలో ప్లాట్లు కొనబడును. నో Brokrs. 9553973999 / 6303049720.
NT-313892

FLAT FOR SALE

★ప్రజ్ఞాపూర్ కరీంనగర్ హైవే ప్రక్కన తక్కువ బడ్జెట్‌లో Luxury అపార్ట్‌మెంట్‌లో Flats కలవు. Sft. 1010, బ్యాంకు లోన్ కలదు. రెడీ టు ఆక్యుపై. Ph: 9396910449.
NT-536

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

గ్రామాల అభివృద్ధే ధ్యేయం

- ఎమ్మెల్యే విజయరమణారావు

కాళ్వశ్రీరాంపూర్: కిష్టంపేటలో సీసీరోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు

కాళ్వశ్రీరాంపూర్/ పెద్దపల్లి టౌన్/ఓదెల/ సుల్తానాబాద్, మార్చి 1: గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తానని ఎమ్మెల్యే సీహెచ్ విజయరమణారావు పేర్కొన్నారు. మండలంలోని చిన్నరాత్‌పల్లి, మొట్లపల్లి, కిష్టంపేట, మీర్జంపేట, తారుపల్లి గ్రామాల్లో సీసీరోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన అనంతరం తారుపల్లిలో యాదవ సంఘం భవన నిర్మాణానికి ఎమ్మెల్యే విజయరమణారావు శుక్రవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ సారయ్యగౌడ్, ఎంపీటీసీ జనార్దన్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు. ఓదెల మండలం బాయమ్మపల్లి, ఇందుర్తి గ్రామాల్లో సీసీఉరోడ్ల నిర్మాణాలకు ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేశారు. ఇక్కడ ఎంపీటీసీ శారదసంపత్, పొత్కపల్లి సింగిల్ విండో చైర్మన్ సుమన్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు. సుల్తానాబాద్ తహసీల్దార్ కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆధార్ సెంటర్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఇక్కడ జడ్పీటీసీ స్వరూపాప్రకాశ్‌రావు, చైర్‌పర్సన్ గాజులలక్ష్మీ రాజమల్లు, వైస్ చైర్‌పర్సన్ సమతాకృష్ణ, తహసీల్దార్, నాయకులు ఉన్నారు.

అమ్మకు కొలువుల కానుక

- అన్నదమ్ములు, సోదరికి ఉద్యోగాలు

అన్నదమ్ములు రాజ్‌కుమార్, రాకేశ్

ధర్మారం, మార్చి1: తండ్రి మరణించగా అన్నీ తానై పెంచి పెద్దచేసి..పెద్ద చదువులు చదివించిన ఆ అమ్మకు పిల్ల లు కొలువుల కాను క ఇచ్చారు. గురువా రం విడుదల చేసిన గురుకుల ఫలితాల్లో తమ్ముడు మూడు కొలువులు కొల్లగొట్టగా, అన్న ఒక ఉద్యోగం సాధించాడు. వారి సోదరి ఇప్పటికే కోర్టులో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నది. ధర్మారానికి చెందిన గోలాడ లక్ష్మి-గంగయ్యకు ఇద్దరు కొడుకులు రాజ్‌కుమార్, రాకేశ్. బిడ్డ జ్యోతి. వీరిది నిరుపేద కుటుంబం. ఈ క్రమంలో 12 ఏండ్ల కిందట గంగయ్య అనారోగ్యంతో మరణించాడు. లక్ష్మి ఓ హోటల్‌లో పనిచేస్తూ పిల్లలను పెంచి పెద్దచేసి పెద్ద చదువులు చదివించింది. గత నెల 19న గురుకుల పీజీటీ, లైబ్రేరియన్ ఫలితాలు వెలువడగా, రాజ్‌కుమార్ ఉద్యోగానికి ఎంపికయ్యాడు. అతడి తమ్ముడు రాకేశ్ పీజీటీ జాబ్‌కు ఎంపికై అదేరోజు హైదరాబాద్‌లో అపాయింట్‌మెంట్ పత్రాలు ప్రస్తుత ప్రభుత్వం నుంచి అందుకున్నారు. గురువారం విడుదల చేసిన గురుకుల ఫలితాల్లో వెలువగా రాకేశ్ డిగ్రీ,జూనియర్ లెక్చరర్ ఉద్యోగాలకు సెలెక్ట్ అయ్యాడు. వీరి సోదరి జ్యోతి 2023 జూన్‌లో కోర్టు ఉద్యోగానికి ఎంపికైంది. ప్రస్తుతం గోదావరిఖని కోర్టులో పనిచేస్తున్నది.

ఒకే ఏడాది రెండు ఉద్యోగాలు

గూడ శైలజ

మంథని రూరల్, మార్చి 1: మండలం వెంకటాపూర్‌కు చెందిన గూడ శైలజ ఇటీవల వెలువడిన గురుకుల పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్ ఫిజికల్ సైన్స్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో 21 ర్యాంక్ సాధించారు. అలాగే గురువారం విడుదలైన గురుకుల జూనియర్ లెక్చరర్ (భౌతిక శాస్త్రం) ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో 43వ ర్యాంక్ సాధించి ఉద్యోగానికి ఎంపికయ్యారు. శైలజ పదో తరగతి వరకు వంగర, భీందేవరపల్లి మండలం హనుమకొండ జిల్లా లోని గురుకుల పాఠశాలలో చదివి, గురుకుల కళాశాలలో ఉద్యోగం సాధించారు.

చెత్త ఊడ్చి.. పిచ్చి మొక్కలు తొలగించి..

- రామగుండం బల్దియా కమిషనర్ శ్రమదానం

బల్దియా పరిసరాల్లో శ్రమదానం చేస్తున్న కమిషనర్ నీహెచ్ శ్రీకాంత్, ఇతర అధికారులు

కోల్‌సిటీ, మార్చి 1: రామగుండం బల్దియా కమిషనర్ శ్రీకాంత్ హోదాను పక్కనబెట్టి శుక్రవారం ఉదయం కార్పొరేషన్ ఆఫీసును చీపురు పట్టి చెత్తను ఊడ్చారు. పిచ్చి మొక్కలను తొలగించారు. శుక్రవారం స్వచ్ఛ భారత్‌లో భాగంగా కార్యాలయ అధికారులు, ఉద్యోగుల సహకారంతో పరిసరాలను క్లీన్ అండ్ గ్రీన్ చేశారు. స్వయంగా కమిషనరే ఇందులో పాల్గొని శ్రమదానం చేసి ఆదర్శంగా నిలిచారు. ఇక్కడ అధికారులు త్రియంబకేశ్వర్ రావు చిన్నారావు, రాజు, రాయలింగు, మనోహర్, మధూకర్ ఉన్నారు.

సౌర విద్యుత్ పథకానికి దరఖాస్తు చేసుకోండి

పెద్దపల్లి టౌన్/కోల్‌సిటీ, మార్చి 1 : కేంద్ర ప్రభుత్వం ప్రజలకు కరెంట్ బిల్లుల భారం నుంచి కాపాడడం కోసం పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన పథకానికి శ్రీకారం చుట్టిందని, ఈ సౌర విద్యుత్ పథకానికి ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని పెద్దపల్లి పోస్టల్ సూపరింటెండెంట్ పసునూరి ప్రభాకర్ తెలిపారు. శుక్రవారం పోస్టల్ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి పథకం వివరాలను పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో రోజురోజుకూ పెరిగిపోతున్న కాలుష్యాన్ని నియంత్రించడం కోసం సహజ వనరులను కాపాడుకోవడానికి కేంద్ర ప్రభుత్వం గ్రీన్ ఎనర్జీ వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నదని అన్నారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఇంటికీ సబ్సిడీలో సోలార్ రూఫ్ ప్లాంట్‌ను నిర్మించి ఇస్తుందన్నారు. ఈ పథకానికి ఇండియా పోస్టాఫీసు కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్లు ప్రారంభించినట్లు పేర్కొన్నారు. వివరాలకు దగ్గరలోని పోస్టాఫీస్‌ను సప్రదించాలని తెలిపారు.

రైతులు సద్వినియోగం చేసుకోవాలి

సుల్తానాబాద్ రూరల్, మార్చి 1: ఈనెల మార్చి 1 నుంచి 30 వరకు పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేస్తారని రైతుల ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశువైద్యాధికారి రవీందర్ రెడ్డి అన్నారు. మండలంలోని కాట్నపల్లి గ్రామంలో శుక్రవారం పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం ఏర్పాటు చేశారు. జిల్లా పశువైద్యాధికారి రవీందర్ రెడ్డి హాజరై పశువులకు టీకాలను వేసి ప్రారంభించారు. కార్యక్రమంలో మండల ప